దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

నం.C/C/565/ATVM /2024 తేది:24.06.2024 PUB/0610

అనుబంధం-1లో తెలిపిన లొకేషన్ల వద్ద ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్ (ATVM) నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు **అనుబంధం-1లో తెలిపిన లొకేషన్ల వద్ద ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్ (ATVM)** నియామకం కొరకు సీల్డ్ దరఖాస్తులు కోరుచున్నారు.

ATVM ఫెసిలిటేటర్స్ **(రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు)** యొక్క నియామకం కొరకు దరఖాస్తు ఫారం అనుబంధం-2లో జతపరచబడినది.

ATVM ఫెసిలిటేటర్స్ **(జనరల్ పబ్లిక్)** యొక్క నియామకం కొరకు దరఖాస్తు ఫారం అనుబంధం-3లో జతపరచబడినది. **రిటైర్డ్ రైల్వే ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.**

దరఖాస్తు ఫారం, అర్హతా ప్రమాణం మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్ **www.scr.indianrailways.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవలెను.

ఆసక్తిగల రిటైర్డ్ ఉద్యోగులు/జనరల్ పబ్లిక్ తమ సీల్డ్ దరఖాస్తును నిర్ధిష్ట రూపంలో సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, సంచాలన్ భవన్, మొదటి అంతస్తు, సికింద్రాబాద్ వారి కార్యాలయంలో **18-07-2024**న **15.00** గంటలలోగా దాఖలు చేయాలి.

18-07-2024న **15.00** గంటలు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు లేదా పరిశీలించబడవు.

దరఖాస్తులు **18-07-2024**న **15.30** గంటలకు తెరువబడతాయి.

తదుపరి వివరాల కొరకు ఏదైనా పనిరోజున దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించగలరు.

డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్.

టెండరు ప్రకటన నెం: G/E.29/Tr./ టెండరు ప్రకటన/07/2024-25 PUB/0611

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండరు నెం. GTL-TRD-29-eTN-11-2024-25, **పని పేరు:** గుంతకల్ డివిజన్ (i) DMM-PAK సెక్షన్‌లో కాళసముద్రం మరియు కదిరి స్టేషన్ల మధ్య రైల్వే కి.మీ. 62/3-4 వద్ద 2-లేన్ ROB యొక్క ప్రతిపాదిత నిర్మాణం. (ii) ములకలచెరువు - తుమ్మనగుంట స్టేషన్ల మధ్య కి.మీ. 109/5-6 వద్ద LC No. 67 స్థానంలో 60 మీ. బో స్ట్రింగ్ గిర్డర్ 2-లేన్ ROB మరియు సబ్‌వే (5.5x3.5) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. (iii) DMM-PAK సెక్షన్‌లో ముదిగుబ్బ మరియు మలకవేముల స్టేషన్ల మధ్య రైల్వే కి.మీ. 37/11-12 వద్ద 2-లేన్ ROB యొక్క ప్రతిపాదిత నిర్మాణం. (iv) DMM-PAK సెక్షన్‌లో మదనపల్లి నుండి పీలేరు ఫోర్ లేనింగ్ ROB యొక్క ప్రతిపాదిత నిర్మాణానికి సంబంధించి OHEకు మోడిఫికేషన్ పనులు - OHE మోడిఫికేషన్ పనులు. **సుమారు విలువ:** రూ. 41,14,482/-, **బయానా:** 82,300/-.

ముగింపు తేది మరియు సమయం: 17-07-2024న **15.00** గంటల వరకు.

గమనిక: 1. టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా టెండరుదారులు **www.ireps.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in**కు లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్.

టెండరు ప్రకటన నెం: CRS-E-18-24-25 PUB/0612

దిగువ తెలిపిన టెండరు నెం.కు సంబంధించి, దిగువ తెలిపిన ప్రకారం ముగింపు తేదీన 15:00 గం.ల వరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **ADEE/CRS/TPTY** వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేది, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. ఏదైనా అందిన అట్టి మాన్యువల్ ఆఫర్ పరిశీలించబడదు.

క్ర.సం. 1, పని వివరణ: టెండరు నెం: CRS-E-18-24-25, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి లోపల స్టోర్స్ బిల్డింగ్ యొక్క పునః ఏర్పాటు కొరకు విద్యుత్ సదుపాయాలు. **సుమారు వ్యయం (రూ.లలో):** 14,43,493/-, **బిడ్ సెక్యూరిటీ (రూ.లలో):** 28,900/-, **పూర్తిచేయు కాలము:** 30 రోజులు, **ముగింపు తేది:** 16-07-2024న 15.00 గం. వరకు.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూచుటకు నోటీసు బోర్డు ప్రదేశం: అసిస్టెంట్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.

అసిస్టెంట్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ CRS, తిరుపతి.

ఇ-టెండరు నోటీస్ నం.G/C.206/GCT/ EGU/2024-25 తేది: 25 జూన్ 2024 PUB/0613

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంతకల్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు 35 సంవత్సరాల కాలవ్యవధికి ఐరనగల్లు స్టేషన్ వద్ద పూర్తిగా రైల్వే భూమిపై గతిశక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ (GCT) అభివృద్ధి కొరకు **https://www.ireps.gov.in** ద్వారా ఇ-టెండరు కోరుచున్నారు.

ఐరనగల్లు స్టేషన్ వద్ద పూర్తిగా రైల్వే భూమి పై గతిశక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ (GCT) అభివృద్ధి (రెండు ప్యాకెట్ల టెండరు విధానం):

టెండరు నోటీస్ నం:- నం. 02-2024-EGU-GCT, పని పేరు: 35 సంవత్సరాల కాలవ్యవధికి పూర్తిగా రైల్వే భూమిపై ''ఐరనగల్లు'' స్టేషన్ వద్ద గతిశక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్ (GCT) అభివృద్ధి మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్. **సవివర అంచనా వ్యయం:** రూ. 19,45,00,459/-, **బయానా:** రూ.1,94,50,100/-

టెండరుదారులు టెండరు డాక్యుమెంటును **http://www.ireps.gov.in** నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండరుదారు/ బిడ్డర్లు క్లాస్ III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ తప్పక కలిగి ఉండాలి మరియు IREPS పోర్టల్‌లో తప్పక నమోదై ఉండాలి. నమోదిత టెండరుదారు /బిడ్డర్లు మాత్రమే ఇ-టెండరింగ్‌లో పాల్గొనగలరు. సంబంధిత పత్రాలన్నీ ఇ-టెండరింగ్‌లో పాల్గొనే సమయంలో తప్పక అప్‌లోడ్ చేయాలి. మ్యాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. బయానాను నెట్ బ్యాంకింగ్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి.

గమనిక: టెండరుదారు డిజిటల్ సర్టిఫికెట్‌తో తగువిధంగా సంతకంచేసి, పూర్తిచేసిన టెండరు ఫారాన్ని తగురీతిలో అప్‌లోడ్ చేయాలి.

ముఖ్యమైన తేదీలు:

బిడ్డింగ్ ప్రారంభ తేది: 02-07-2024, **టెండర్ల ముగింపు:** 16-07-2024న 15.00 గం. వరకు, **టెండర్లు తెరుచుట:** 16-07-2024న 15.30 గం.కు, **టెండరు కోరుతున్న అధికారి:** సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, డివిజినల్ రైల్వే మేనేజర్ కార్యాలయం, గుంతకల్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్-515801.

తదుపరి వివరాల కొరకు బిడ్డర్లు ఏదైనా పనిరోజున దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించవలెను. ఈ నోటిఫికేషన్ వెబ్‌సైట్ http://ireps.gov.in లో అప్‌లోడ్ చేయబడినది.

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంతకల్ A0776

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

తెలుగులోనే అత్యధిక సభ్యుల ప్రమాణం

- **ఆంగ్లంలో ఐదుగురు, ఉర్దూ, హిందీలో ఒక్కొక్కరు**
- **అసదుద్దీన్ జై పాలస్తీనా నినాదంపై బీజేపీ అభ్యంతరం**

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): లోక్‌సభలో రెండోరోజు తెలంగాణకు చెందిన 15మంది సభ్యులు ప్రమాణం స్వీకారం చేశారు. అత్యధిక మంది తెలుగులో ప్రమాణం చేయగా, ఇంగ్లిష్‌లో కొందరు, ఉర్దూ, హిందీలో ఒక్కొక్కరు ప్రమాణం చేశారు. సురేశ్ షెట్కార్, ఈటల రాజేందర్, డీకే అరుణ, మల్లు రవి, కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కడియం కావ్య, బలరాంనాయక్ తెలుగులో, గడ్డం వంశీకృష్ణ, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి ఇంగ్లిష్‌లో, గోడెం నగేశ్ హిందీలో, అసదుద్దీన్ ఒవైసీ ఉర్దూలో ప్రమాణం చేశారు. సురేశ్ షెట్కార్, రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, ఒవైసీ, మల్లు రవి, రఘువీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, కావ్య, బలరాంనాయక్, రఘురాంరెడ్డి .. 'జై తెలంగాణ' అని నినదించారు. జై సమ్మక్క సారలమ్మ అని ఈటల, జై లక్ష్మీనర్సింహస్వామి అని కిరణ్‌కుమార్‌రెడ్డి, జై భద్రకాళి అని కావ్య, జై తుల్జాభవాని అని బలరాంనాయక్, జై భీం అని అసదుద్దీన్, మల్లు రవి, కావ్య, రఘురాంరెడ్డి నినదించారు. జై పాలస్తీనా, అల్లాహో అక్బర్ అంటూ ఎంపీ అసదుద్దీన్ ప్రమాణం పూర్తిచేశారు. జై పాలస్తీనా అని నినదించడంపై మంత్రులు, బీజేపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. రికార్డుల నుంచి ఆ పదాలను తొలగించే విషయాన్ని పరిశీలిస్తానని స్పీకర్ స్థానంలో ఉన్న రాధామోహన్‌సింగ్ పేర్కొన్నారు.

200 రోజుల్లో 28 వేల కోట్ల అప్పు

- **సర్కారు అప్పులు సరే.. ఆస్తుల కల్పనేది?**
- **ప్రాజెక్టు కట్టిందీ లేదు.. పథకం పెట్టిందీ లేదు**
- **కప్పిపుచ్చుకునేందుకు 'లీపేమెంట్స్' నాటకాలు**
- **తాజాగా టీజీఐఐసీ నుంచి రుణ సేకరణకు యత్నాలు**
- **ఆర్థిక నిపుణులు, రాజకీయవేత్తల తీవ్ర విమర్శలు**

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణను అప్పుల కుప్పగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మరో రూ.1,000 కోట్ల రుణం తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 వేల కోట్లకు, గత ఆరున్నర నెలల్లో తీసుకున్న మొత్తం అప్పు రూ.28 వేల కోట్లకు చేరింది. అంటే రోజుకు ఏకంగా రూ.143 కోట్ల చొప్పున రుణాలు సేకరించింది. కానీ, రాష్ట్రంలో ఆస్తులను సృష్టించడంపై రేవంత్ సర్కారు ఎలాంటి శ్రద్ధ కనబరచడం లేదని ఆర్థిక రంగ నిపుణులు, రాజకీయవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అప్పులతో ఒక భారీ ప్రాజెక్టు కానీ, ప్రజల జీవితాలను మార్చే ఒక భారీ పథకంగానీ చేపట్టిన దాఖలాలు లేవని చెప్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందని తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్.. ఇప్పుడు తాను చేస్తున్నదేమిటని ప్రశ్నిస్తున్నారు. తెచ్చిన అప్పులతో ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వాలు తెచ్చిన అప్పులను పెట్టుబడిగా మార్చి.. భవిష్యత్తులో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆదాయ వనరుగా మారే ప్రాజెక్టుల్లోనో, ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థను ఏర్పాటు చేయడానికో వాడుతుంటాయని చెప్తున్నారు. ఉదాహరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తీసుకొచ్చి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసింది. ఇవి ప్రత్యక్షంగా ప్రజలకు, పరోక్షంగా ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మారాయి. రుణం సేకరించి మిషన్ భగీరథ పథకాన్ని పూర్తి చేసింది. ఇది ఆదాయ వనరు కాకపోయినా, ప్రజల జీవన స్థితిగతులను మార్చింది. ఇలాంటి పథకాలు గత ఆరున్నర నెలల్లో ఒక్కటి కూడా ప్రకటించలేదని గుర్తు చేస్తున్నారు. 'ఒక్క ప్రాజెక్టు కట్టిందీ లేదు.. కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందీ లేదు' అంటూ విమర్శిస్తున్నారు.

కప్పిపుచ్చుకునేందుకే 'లీ పేమెంట్స్'?

'నాడు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి, ఇప్పుడు మీరు కూడా అప్పులు చేస్తున్నారు కదా?' అని రేవంత్ సర్కారుకు వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం కొత్త పాట మొదలు పెట్టిందని ఆర్థిక వేత్తలు చెప్తున్నారు. తెచ్చిన అప్పుల కన్నా, తీర్చిన బాకీలే ఎక్కువ ఉన్నాయంటూ ప్రచారం చేసుకుంటున్నదని మండిపడుతున్నారు.

రూ.25 వేల కోట్ల అప్పులు తెచ్చామని, ఇదే సమయంలో రూ.38 వేల కోట్ల మేర వడ్డీలు, కిస్తీలు చెల్లించామంటూ తమ అనుకూల మీడియాలో కథనాలు రాయించుకొని సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నదని విమర్శిస్తున్నారు. ప్రభుత్వాలకు వాసత్వంగా రుణాలు రావడం సహజమేనని చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుడు డిసెంబర్‌లో విడుదల చేసిన శ్వేతపత్రంలో తెలంగాణ ఏర్పడేనాటికి రూ.72,658 కోట్ల అప్పులు ఉన్నట్టు పేర్కొన్నారని గుర్తు చేస్తున్నారు. అప్పటికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులు కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేవని వివరించారు. దీంతో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు రుణాలను సేకరించి ఆ నిధులను మూలధన వ్యయంగా ఖర్చు చేసిందని చెప్పున్నారు. అటు మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఇటు భారీ ప్రాజెక్టులు, పథకాలను అమలు చేసిందని వివరిస్తున్నారు. ఫలితంగా రాష్ట్ర ఆదాయం, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వంటివి రెండున్నర రెట్ల మేర పెరిగాయని ఉదహరిస్తున్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి వస్తున్న ఆదాయం పోనూ.. తీసుకొచ్చే అప్పులను మూలధన వ్యయంగా ఖర్చు చేయాల్సింది పోయి.. ఏ రంగానికి ఖర్చు చేస్తున్నామో కూడా ప్రజలకు చెప్పడం లేదని విమర్శిస్తున్నారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు 'రీపేమెంట్స్' పేరుతో నాటకాలు ఆడుతున్నదని మండిపడుతున్నారు.

టీజీఐఐసీ ద్వారా మరో 5 వేల కోట్ల రుణం

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంటున్న రుణాలకు అదనంగా కార్పొరేషన్ల ద్వారా అప్పులు తేవాలని నిర్ణయించింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) ద్వారా రూ.5 వేల కోట్ల రుణాలు తీసుకోనున్నది. ఈ మేరకు ప్రకటన కూడా విడుదల చేసింది. ఆదివారం నుంచి బిడ్డింగ్ మొదలైంది. జూలై 1వ తేదీలోగా బిడ్లు దాఖలు చేయాలని సూచించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, రుణాలు సేకరిస్తున్నదంటూ ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ గగ్గోలు పెట్టిన విషయాన్ని రాజకీయవేత్తలు గుర్తుచేస్తున్నారు. అలాంటిది ఇప్పుడు టీజీఐఐసీ ద్వారా ఏకంగా రూ.5 వేల కోట్లు సేకరించడంపై మండిపడుతున్నారు. సేకరించే నిధులను మౌలిక వసతుల కల్పనకు వినియోగిస్తారా? లేదా నిధులను మళ్లించి ఇతర పథకాలకు పంపుతారా? అని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. టీజీఐఐసీ కార్పొరేషన్ రుణాల సేకరణ ప్రక్రియ సవ్యంగా సాగితే.. మిగతా అన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు సేకరించాలన్నదే ప్రభుత్వం ప్రణాళికగా చెప్పుకుంటున్నారు.

ఇసుక మాఫియా బరితెగింపు

- **కానిస్టేబుల్ సహా ట్రాక్టర్‌ను చెరువులో వేసేందుకు యత్నం**
- **కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు**
- **నామాపూర్‌లో 5 ట్రాక్టర్లు సీజ్**

గాయపడ్డ సత్యనారాయణ

ముస్తాబాద్, జూన్ 25: రోజురోజుకూ ఇసుక మాఫియా బరితెగిస్తున్నది. అడ్డొస్తున్న పోలీసులు, అధికారులను హతమార్చేందుకు తెగబడుతున్నది. మొన్న వేములవాడలో మైనింగ్ అధికారులపై జరిగిన దాడి ఘటన మరువక ముందే.. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ఓ కానిస్టేబుల్‌ను హతమార్చేందుకు యత్నించింది. ట్రాక్టర్ ఇంజిన్ బానెట్‌పై కూర్చున్న కానిస్టేబుల్‌ను వాహనంతోసహా చెరువులో పడేసేందుకు డ్రైవర్ యత్నించాడు. పసిగట్టిన కానిస్టేబుల్ దూకడంతో గాయాలు కాగా.. ట్రాక్టర్ చెరువులో పడిపోయింది. సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్ వివరాలు వెల్లడించారు. రామలక్ష్మణులపల్లె మానేరు వాగు నుంచి రాంరెడ్డిపల్లె మీదుగా నామాపూర్ వేల చెరువు కట్టపై నుంచి అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం ఉదయం ఎస్సై శేఖర్ రెడ్డి సిబ్బందితో వెళ్లి ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. నాలుగు ట్రాక్టర్లను ఎస్సై, సిబ్బంది ఠాణా కు తరలించారు. ఐదో ట్రాక్టర్ బానెట్‌పై డ్రైవర్ పక్కన కానిస్టేబుల్ సత్యనారాయణ కూర్చోని స్టేషన్‌కు తరలిస్తున్నాడు. ట్రాక్టర్‌ను సీజ్ చేస్తారని, తప్పించుకోవాలని డ్రైవర్ భూక్య గురుబాబు.. చెరువుకట్ట పైనుంచి ట్రాక్టర్‌ను వేగంగా నడిపి డ్రైవర్‌ను చెరువులో పడేసేందుకు యత్నించాడు. పసిగట్టిన కానిస్టేబుల్ ట్రాక్టర్‌పై నుంచి దూకేశాడు. ట్రాక్టర్ చెరువులో పడిపోగా.. డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. వెనుక వచ్చే ట్రాక్టర్ కనిపించకపోవడం, అరుపులు వినిపించడంతో పోలీసులు వెనక్కివచ్చారు. గాయాలై రక్తపు మడుగులో ఉన్న సత్యనారాయణను చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు. గురుబాబుపై అనేక కేసులున్నాయని, పలు సార్లు ఇసుక తరలిస్తూ పట్టుబడ్డాడని, 2013లో మర్డర్ కేసు, భూతగాదా కేసులు ఉన్నాయని, రౌడీషీట్ కూడా ఉందని వివరించారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు. 4 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని, ఆరుగురిని అరెస్టు చేశామని తెలిపారు.

'పీఎం శ్రీ'కి మరో 251 స్కూళ్లు

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా స్కూల్స్ (పీఎం శ్రీ) పథకానికి రాష్ట్రం నుంచి మరో 251 సర్కారు స్కూళ్లు ఎంపికయ్యాయి. నిరుడు 543 స్కూళ్లు ఎంపికకాగా, ఈ ఏడాది మరో 251 స్కూళ్లు ఎంపికయ్యాయి. దీంతో రాష్ట్రంలో పీఎం శ్రీ స్కూళ్ల సంఖ్య 794కు చేరింది. ఈ ఏడాది ఉన్నత పాఠశాలల్లో పలు స్పెషలైజేషన్లలో శిక్షణనిచ్చేందుకు రాష్ట్ర సమగ్రశిక్ష అధికారులు ప్రణాళికలు రూపొందించారు. 65 బడుల్లో కంప్యూటర్ ల్యాబులు, 97 పాఠశాలల్లో సైన్స్‌ల్యాబులు, గ్రంథాలయాలను నెలకొల్పనున్నారు. హైస్కూల్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్‌తో పాటు ఏఐఎంఎల్, కోడింగ్, రోబోటిక్స్ వంటి కోర్సుల్లో తర్ఫీదునిస్తారు. ఆయా బడుల్లో షూటింగ్, ఫెన్సింగ్, ఆర్చరీ వంటి ఆటల్లో శిక్షణనిస్తారు.

బదిలీలు, పదోన్నతులు కల్పించాలి: టీపీటీఎఫ్

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): గిరిజన సంక్షేమశాఖలో కొత్తగా వచ్చిన సర్వీసు రూల్స్ ఆధారంగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ కోరింది. ప్రభుత్వ, పంచాయతీరాజ్ విద్యాశాఖల్లో మాదిరిగానే గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న భాషాపండితులు, పీఈటీల పోస్టులను ఉన్నతీకరించి పదోన్నతులు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై అశోక్ కుమార్, పీ నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

జీహెచ్ఎంసీలోకి 'కంటోన్మెంట్' ప్రాంతాలు

- **విలీన ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్న కేంద్రం**
- **రాష్ట్ర అధికారులతో రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని సివిల్ ప్రాంతాలు త్వరలో మున్సిపాలిటీల్లో విలీనం కానున్నాయి. ఈ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని రక్షణశాఖ కార్యదర్శి ఏ గిరిధర్ రాష్ట్ర అధికారులకు సూచించారు. బ్రిటిష్ కాలం నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పారు. కంటోన్మెంట్ల పరిధిలోని సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే విధివిధానాలపై మంగళవారం ఆయన ఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎస్ శాంతి కుమారి ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ప్రాంతాలను జీహెచ్ఎంసీలో విలీనంచేయాలన్న కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్టు చెప్పారు. సంబంధిత విధివిధానాల ఖరారు కోసం కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ తన నివేదికను ఇంకా రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోలేదని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, మున్సిపల్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు కూడా పాల్గొన్నారు.

నిరుద్యోగులు కుత కుత

- **ఉద్యోగాల కోసం ఉద్యమాలు**
- **వికారాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బిష్టిబొమ్మ దహనం**
- **త్వరలో ముట్టడి కార్యక్రమాలు, దీక్షలు**
- **జిల్లాల వారీగా నిరుద్యోగ కమిటీలకు సన్నాహాలు**
- **జూలై మొదటివారంలో మరో భారీ దీక్షలకు ప్రణాళికలు**

హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ జూన్ 25 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు కుత కుతలాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమబాట పట్టారు. ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు, టీజీపీఎస్సీ ముట్టడి వంటి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రూప్-1లో 1:100 నిష్పత్తి ప్రకారం మెయిన్‌కు ఎంపిక చేయాలని, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీలో ఖాళీల సంఖ్య పెంచాలని, జీవో 46 రద్దు, గురుకులాల్లో రీలింక్విష్‌మెంట్ అమలుకు రెండు రోజులుగా గాంధీ దవాఖానలో నిరుద్యోగి మోతీలాల్ నాయక్ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. మద్దతుగా వేలాది మంది నిరుద్యోగులు ముందుకొస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నయవంచనకు పాల్పడ్డారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ... వికారాబాద్‌లో దిష్టిబొమ్మను నిరుద్యోగులు దహనం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వంగా ముద్రపడిన కాంగ్రెస్ వైఖరి పట్ల సాహిత్యకారులు నిరసన వ్యక్తంచేస్తూ నిరుద్యోగుల ఉద్యమాలకు అండగా నిలుస్తున్నట్టు తెలిసింది. కళాకారులు పాటల రూపంలో వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. పలువురు మేధావులు, ప్రొఫెసర్లు, రాజకీయ పార్టీలు నేతలు కూడా నిరుద్యోగులకు మద్దతుగా నిలుస్తున్నారు. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నారు.

ఉద్యోగాల ప్రస్తావనే లేదు: నాగేశ్వర్

'గత ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించిన నిరుద్యోగుల అంశమే, తిరిగి ఆ పార్టీని వెక్కిరిస్తుంది. అధికారంలోకి వచ్చిన కేవలం ఆరు నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించాలి అని నిరుద్యోగులు భావించే పరిస్థితి వచ్చింది' అని మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రస్తావించిన విధంగా జాబ్ క్యాలండర్ ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పటివరకు లక్ష ఉద్యోగాలు ఇవ్వాలి కదా అని నిలదీశారు.

కొనసాగుతున్న మోతీలాల్ దీక్ష

నిరుద్యోగుల డిమాండ్ల సాధనే లక్ష్యంగా నిరుద్యోగ, విద్యార్థి జేఏసీ చైర్మన్, ఓయూ జేఏసీ నేత మోతీలాల్‌నాయక్ చేపట్టిన దీక్ష రెండోరోజుకు చేరింది. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో మోతీలాల్‌నాయక్ నిరాహార దీక్ష చేపట్టిన క్రమంలో పోలీసులు అదుపులోకి తీసుకుని, ఓయూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మోతీలాల్ పోలీస్ స్టేషన్‌లో దీక్